కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నాగన్నస తీమణిస త్యమ్మకుచెక్కునుఅం దజేస్తున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- కార్యకర్త ఇంటికి వెళ్లి చెక్కు అందజేత

అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(చిన్నచింతకుంట), మే 24: ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట మండలం మద్దూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నాగన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పార్టీ సభ్యత్వ బీమా మంజూరుకు కృషి చేశారు. ఈ మేరకు పార్టీ తరపున అందిన రూ.2లక్షల చెక్కును ఆయన శుక్రవారం నాగన్న ఇంటికి వెళ్లి, అతడి భార్య సత్యమ్మకు అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, పరిస్థితిపై ఆరా తీశారు. అధైర్యపడొద్దని, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, రాము, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

చిన్నచింతకుంట మండలంలోని అల్లీపూర్‌లో శుక్రవారం సాయంత్రం గాలివానకు ఇంటిపైకప్పు రేకులు ఎగిరిపోయాయి. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. అల్లీపూర్ గ్రామానికి చెందిన పెద్ద రంగన్న ఇంటికి రేకులతో కప్పు వేసుకున్నాడు. గాలి తీవ్రతకు మొత్తం ఎగిరిపోయాయి. విషయం తెలిసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి పరిశీలించారు. వెంటనే రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కురుమూర్తి దేవస్థానం ప్రధాన అర్చకుడు వెంకటేశ్వరచార్యులు రెండ్రోజుల క్రితం మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బల రాం తండ్రి సుతారి కుర్మన్న మూడురోజుల క్రితం మృతి చెందాడని స్థానిక నాయకులు చెప్పడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నకిలీ విత్తనాలను కట్టడి చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్నకలె క్టర్ర వినాయక్

పాలమూరు, మే 24 : నకిలీ విత్తనాలు విక్రయించకుండా వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో వ్యవసాయ, పోలీస్‌శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాధికారులు విత్తన డీలర్ ఔట్‌లెట్లను తనిఖీ చేయాలన్నారు. లైసెన్స్, వ్యాలిడిటీ, స్టాక్, ధరల పట్టిక వంటి అంశాలపై దుకాణదారులు కచ్చితంగా పాటించేలా ఆదేశించాలని స్పష్టం చేశారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఎప్పారు. నకిలీ విత్తనాల వల్ల గతంలో పంట నష్టపోయిన ప్రాంతాల్లో వివరాలను తెలుసుకొని నిఘా పెంచాలని చెప్పారు. వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొంది న డీలర్ వద్ద రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. లూజ్ పాకెట్లు, పగిలిన సంచులు, డబ్బాల విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏఈవోలతో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్

పరీక్ష కేంద్రాల్లో అధికారుల తనిఖీలు

పరీక్ష కేంద్రంలోత నిఖీని ర్వహిస్తున్న స్పెషల్ స్క్వాడ్అధి కారి పాండు

పాలమూరు, మే 24 : మహబూబ్‌నగర్ జిల్లాలో పాలిసెట్ పరీక్షను శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లా ప్రత్యేక అబ్జర్వర్ ఎన్.శ్రీనివాసరావు, కలెక్టర్ రవి నాయక్ నియమించిన స్పెషల్ స్క్వాడ్ పాండు, జిల్లా కోర్డినేటర్ నాగరాజు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. పరీక్షకు 3,332 మంది విద్యార్థులకు 2,985మంది హాజరు కాగా, 347మంది గైర్హాజరయ్యారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

బాలానగర్, మే, 24 : మండలంలోని ఉడిత్యాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మండల ప్రత్యేకాధికారి బాబూరావు పరిశీలించారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీని పరిశీలించారు. ఏపీఎం నాగరాజు, పీఏసీఎస్ శ్యాంసుందర్‌రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

గాలివానతో ఇక్కట్లు

బాలానగర్, మే, 24 : మండలంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో వర్షం కురిసింది. సుమారు అరగంటపాటు కురిసిన ఈదురు గాలులతో వివిధ గ్రామాల్లో మామిడి తోటల్లో, రోడ్ల పక్కన చెట్లు విరిగిపోయాయి. నేరళ్లపల్లి పరిధిలోని వాయిల్‌కుంటతండాలో దేస్యానాయక్ ఇంటి పైకప్పు ఎగిరిపోయింది. ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంతలో వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

పేటలో హాల్‌టికెట్‌న ంబర్లు చూసుకుంటున్నవిదా ార్థులు

పాలమూరు/నారాయణపేట రూరల్, మే 24 : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్‌సుమన్ తెలిపారు. 21 పరీక్షా కేంద్రా ల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 1,696 మందికి గానూ 1,573 మంది, రెండో సంవత్సరంలో 700 మందికి 627 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

నారాయణపేట జిల్లాలో..

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు గానూ జిల్లావ్యాప్తంగా 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించారు. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 480 మందికి 453 మంది, ఒకేషనల్‌లో 58 మందికి 54మంది విద్యార్థులు హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం జనరల్‌లో 145 మందికి 140, ఒకేషనల్‌లో 24మందికి 22 మంది హాజరయ్యారు. నారాయణపేట, మఖ్తల్, ధన్వాడ, మరికల్, కోస్గిలో పరీక్షా కేంద్రాలను అధికారులు తనిఖీ చేసినట్లు కన్వీనర్ సుదర్శన్‌రావు తెలిపారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

- అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్

మంగంపేట్‌త ండాలో పాఠశాలనుప రిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహ్మదాబాద్, మే 24 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని, లేదంటే చర్యలు తప్పవని అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని బొమ్మికుంటతండా, మంగంపేట్ తండాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా వేగిరం చేయాలన్నారు. అలాగే గండీడ్ మండలంలోని అంచన్‌పల్లి, చిన్నవార్వాల్ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, ఎంఈవో వెంకటయ్య, పీఆర్ ఏఈ మతీన్, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కణతి తొలగింపు

నారాయణపేట టౌన్, మే 24 : పట్టణంలోని గీతా దవాఖాన వైద్య బృందం శుక్రవారం శస్త్రచికిత్స నిర్వహించి ఓ మహిళ కడుపులో నుంచి 6కిలోల కణతిని తొలగించారు. ఊట్కూర్ మండలం బిజ్వార్‌కు చెందిన జయమ్మ కొన్నేండ్లుగా కడుపునొప్పితో బాధపడుతూ పట్టణంలోని గీతా దవాఖాన వైద్యులను సంప్రదించింది. వైద్య నిపుణులు విశ్వనాథ్, గీత మహిళకు ఆపరేషన్ చేసి 6కిలోల కణతిని తొలగించారు. వైద్య సిబ్బంది స్పందన, భరత్‌ద్వాజ్, థౌసిఫ్, కార్తీక్, వినోద్ పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక

ఊట్కూర్, మే 24 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు (ఎన్ఎంఎంఎస్) స్థానిక జెడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు హెచ్ఎం సురేష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కె.బాలకృష్ణగౌడ్, జి.మహేశ్, వి.భీమేష్, పి.మహేశ్ గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏడాదికి రూ.12వేల స్కాలర్‌షిప్ లభిస్తుందని తెలిపారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Enganolla Anitha D/o Pedda Pirangi Anjilappa, age 30 years, Occ: Business, R/o H.No.3-82, Gundumal Vil., Kosgi Mndl., Narayanpet Dist., **Applicant/ Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing No. 22-30, (assessment No. 1218110296) constructed in residential plot admeasuring 202.2 Sq.Yrds., plinth area 212 SFT., situated in Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** House of Dammidi Anjilaiah, **West:** CC Road, **North:** CC Road, **South:** House of Thimmagalla Ramulu
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

చెరువులో మునిగి యువకుడి మృతి

ఆంజనేయులు(ఫైల్)

నవాబ్‌పేట, మే 24 : చెరువులో మునిగి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని యన్మన్‌గండ్లలో చోటుచేసుకున్నది. ప్ర త్యక్షసాక్షులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని యన్మన్‌గండ్లకు చెందిన మంగలి ఆంజనేయులు(26) శుక్రవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు పెద్ద చెరువుకి వెళ్లాడు. ఆంజనేయులు కొద్ది సేపు ఈత కొట్టిన తర్వాత చెరువులో లోతుకు వెళ్లి ఊపిరాడక నీటిలో మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు కాపాడేందుకు ప్రయత్నించినా దొరకలేదు. దీంతో నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల, రుక్కంపల్లి గ్రామాలకు చెందిన యువకులు చెరువులో గాలించి ఆంజనేయులు మృతదేహాన్ని వెలికి తీశారు. కాగా, ఆంజనేయులుకు రెండేండ్ల కిందట వివాహం కాగా, ప్రస్తుతం అతడి భార్య వేదశ్రీ గర్భవతిగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై అభిషేక్‌రెడ్డి తెలిపారు.

మహిళ దారుణ హత్య

భూత్పూర్, మే24: మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ శివారులో గురువారం రాత్రి గుర్తుతెలియని మహిళను, గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. అమిస్తాపూర్ శివారులోని గిరిధారి వెంచర్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న పనుల వద్ద మృతదేహాన్ని గమనించిన మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ చంద్రశేఖర్‌గౌడ్ ఫిర్యాదు చేశారని తెలిపారు. మృతురాలి గొంతుపై రెండు బలమైన బ్లేడ్ గాట్లు ఉన్నాయి. పెద్దబండరాయితో ముఖంపై బాదారని తెలిపారు. మృతురాలు పసుపు రంగు చీర, మెరూన్ కలర్ జాకెట్ ధరించి ఉందని, చేతిలో ప్లాస్టిక్ కవర్ సంచి ఉందని, కుడిచేతిపై యాదమ్మ అనే పేరుతో పచ్చబొట్టు ఉందని పేర్కొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ రూరల్ మండల పరిధిలోని గాజులపేట గ్రామానికి చెందిన దాసరి లక్ష్మీ(32)గా గుర్తించినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

ఈదురుగాలుల బీభత్సం

మక్తల్ టౌన్:సామా న్‌పల్లి-జక్లేర్‌ర హదారిపైనే లకొరిగినచెట్లు

మూసాపేటలో కరెంటు పోల్‌కు తట్టుకున్న ఇంటిపై కప్పిన కవరు

మూసాపేట, మే 24: ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఇండ్ల పైకప్పు కోసం వేసుకున్న కవర్లు, ఇనుప రేకులు గాలికి ఎగిరిపోయాయి. గురువారం సాయంత్రం 4గంటల తర్వాత మూసాపేట, అడ్డాకుల మండలాల్లో ఈదురు గాలులతో వర్షం కురిసింది. గాలులధాటికి మూసాపేట, జానంపేట, అచ్చాయిపల్లి, సంకలమద్ది, నిజాలాపూర్‌లో పాత ఇండ్లు, రేకుల ఇండ్లపై కవర్లు గాలికి ఎగిరిపోయాయి. షెడ్లు, తాత్కాలిక నీడ హోటళ్లు, ఇండ్లకు వేసిన రేకులు కొట్టుకుపోయాయి. అలాగే చక్రాపూర్‌లో ఈదురుగాలులకు చెట్లు విరిగిపడ్డాయి. జానంపేట,సంకలమద్దిలో స్తంభాలు విరిగిపడగా, విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

మక్తల్ మండలంలో..

మక్తల్ టౌన్, మే 24 : గాలివాన బీభత్సంతో శుక్రవారం సాయంత్రం మక్తల్ మండలం సామాన్‌పల్లిలో విద్యుత్ అంతరాయం నెలకొన్నది. రహదారిపై చెట్లు కూలిపడ్డాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. సామాన్‌పల్లి-జక్లేర్ రహదారిపై చెట్లు పడిపోయి రాకపోకలు నిలిచాయి.జోలాపురంలో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

రాలిన మామిడి..

నవాబ్‌పేట, మే 24 : మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం గాలివాన బీభత్సం సృష్టించింది. వివిధ గ్రామాల్లో చెట్లు విరిగాయి. మామిడి కాయలు నేలరాలడంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, మే 24 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని యాద్గీర్‌రోడ్డులో పీఎస్ సునంద మల్టీస్పెషాలిటీ దవాఖాన నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో ఇలాంటి మల్టీ స్పెషాలిటీ దవాఖాన నిర్మించి ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక రాష్ట్రం గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణగౌడ మాట్లాడుతూ యువ వైద్యులకు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్ మహేశ్, బీజేపీ నాయకులు రతంగపాండురెడ్డి, శ్రీనివాస్, సత్యయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండివేణుగోపాల్, దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్‌శెట్టి, దీపికా శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

- డీఆర్‌డీవో నర్సింహులు

వెన్నాచేడ్‌న ర్సరీలోమొ క్కలనుప రిశీలిస్తున్నడీ ఆర్‌డీవోన ర్సింహులు

గండీడ్, మే 24 : ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో నర్సింహులు సూచించారు. శుక్రవారం మండలంలోని వెన్నాచేడ్ చెరువులో చేపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీల హాజరు, పనిని బట్టి మస్టర్లలో నమోదు చేయాలన్నారు. మండలంలోనే అత్యధికంగా ఉపాధికూలీలు వెన్నాచేడ్‌లో పనిచేస్తున్నారని చెప్పారు. చెరువులో రెండు చేపల గుంతల మంజూరుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతరం నర్సరీలో పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు. మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో హరిచంద్రుడు, పంచాయతీ కార్యదర్శి ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలలుగా లీకేజీ

- కలుషితమవుతున్న మిషన్ భగీరథ వాటర్

ఎన్సీకాలనీలో లీకవుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్

హన్వాడ, మే 24: మండల కేంద్రంలో తాగునీటి పైపులైన్ లీకేజీ గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. రెండు నెలలుగా మిషన్ భగీరథ నీరు వృథా అవుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. అధికారులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. హన్వాడలోని ఎన్సీకాలనీ వద్ద రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైపులైన్‌కు లీకేజీ ఏర్పడింది. నీళ్లు రోడ్డుపై ప్రవహిస్తున్నా, కలుషితమవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

గురుకులంలో ప్రవేశాలకు మరో అవకాశం

పాలమూరు, మే 24 : 2024-25 విద్యా సంతవ్సరానికి మహబూబ్‌నగర్‌లోని ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారిణి ఫ్లారెన్స్‌రాణి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి 31వ తేదీ వరకు గురుకుల సొసైటీ వెబ్‌సైట్ WWW.TSWREIS.AC.IN ద్వారా రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఊట్కూర్ పాఠశాలలో..

ఊట్కూర్, మే 24 : ఎస్సీ గురుకులంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్‌లో చేరేందుకు మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఊట్కూర్ పాఠశాల ప్రిన్సిపాల్ సునీత ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ, వొకేషనల్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని, ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

ఆడపడుచు పెండ్లికి ఆర్థిక సాయం

ఆర్థికసాయంఅం దజేస్తున్నశ్రీని వాస్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 24: కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన హమీద్ చిన్నాచితక పనులు చేస్తూవచ్చిన డబ్బుతో చిన్నపాటి పూరింట్లో ఉంటూ భార్య, కూతురు, కొడుకుతో కలిసి పేదరికంతో జీవిస్తున్నాడు. గ్రామంలో కులపెద్దల సహాయ సహకారంతో తన ఒక్కగానొక్క కూతురుకు వివాహం నిశ్చయించారు. పెళ్లి ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈవిషయం తెలియడంతో మండల కేంద్రానికి చెందిన నాయకులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తనవంతుగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశాడు.

కొనుగోలుకు రసీదు తప్పనిసరి

మాట్లాడుతున్నవ్యవ సాయఅధి కారి మిథున్‌చక్రవర్తి

మక్తల్ టౌన్, మే 24 : వినియోగదారులు కొనుగోలుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, దీని వల్ల ఎదైనా మోసం జరిగితే ప్రశ్నించేందుకు అధికారముంటుందని డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిలర్ దత్తాత్రేయ, మండల వ్యవసాయశాఖ అధికారి మిథున్ చక్రవర్తి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం మక్తల్ మండలం దాసరిదొడ్డి, తిర్మలాపూర్‌లో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఖరీదు చేస్తున్న విత్తనాలు, క్రిమి సంహారక మందులకు రసీదులను తీసుకొని అవి సరిగా పనిచేయకపోతే వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత శాస్త్రవేత్తలు విచారణ చేసి పొరపాటు ఉంటే కంపెనీలపై కేసు నమోదు చేసేందుకు వీలుంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే సమాచారాన్ని పోలీసులకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు సురేందర్, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

కోస్గి, మే 24 : అధికారులు నకిలీ విత్తనాలు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని ఏడీఏ నగేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం కడంపల్లిలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో నరేందర్, రైతులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పంపిణీ

సర్టిఫికెట్లుఅం దజేస్తున్నఅధి కారిన ర్సింహారావు

మక్తల్ టౌన్, మే 24 : స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజుల పాటు కుట్టుమిషన్‌లో శిక్షణ ఇచ్చినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్‌లోని జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో 45రోజులపాటు కుట్టుమిషన్‌లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో సరోజిని, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ విజయ్, అనిత, శ్రావణి, నరసింహ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

పోల్లేపల్లి హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

కోస్గి, మే 24 : దేవాదాయ ధర్మాదాయ శాఖ అనంతగిరి ఈవో నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోల్లేపల్లి ఎల్లమ్మ ఆలయంలో హుండీ లెక్కించారు. రూ.5లక్షల 67,108 వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం మేనేజర్ రాజేందర్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ జయరాములు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి వసంతోత్సవం

పాలమూరు, మే 24 : మహబూబ్‌నగర్ మండలం మన్యంకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం అనుసంధానమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంత్యుత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి భక్తిశ్రద్ధలతో సుదర్శన చక్రస్నానం ఆచరించారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య వసంతోత్సవం నిర్వహించారు. ఒకరిపైఒకరు రంగు చల్లుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, భక్తులు పాల్గొన్నారు.

పేటలో ప్రత్యేక పూజలు

నారాయణపేట, మే 24 : కలియుగంలో ధర్మరక్షణకు సోపానం నారసింహుడి అవతారమని ప్రముఖ జ్యోతిష్య పండితుడు విద్వాన్ అనిల్ జోషి అన్నారు. నరసింహస్వామి జయంత్యుత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని రాఘవేంద్రస్వామి సహిత షోడష బాహు లక్ష్మీ నారసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులనుద్దేశించి విద్వాన్ అనిల్ జోషి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచారి, రాఘవేంద్రస్వామి సేవా సమితి సభ్యులు శేషు, ప్రసాద్, అనిరుధ్, ప్రహ్లాద్, మంజునాథ్, రాఘవేంద్రరావు, సీతారామరావు తదితరులు పాల్గొన్నారు.